## మద్యం షాపు మూసివేత

లింగపాలెం, మేజర్ న్యూస్: లింగపాలెంలో దళితవాడ దగ్గర మద్యంషాపు(51)వద్దు అంటూ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన గ్రామస్థులు. దీనితో షాపుని ప్రస్తుతానికి మూసి వేసిన చింతలపూడి ఎక్సైజ్ అదికారులు.




నేటి దినపత్రిక సూర్య 18వ వసంతం

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,19 అక్టోబర్ 2024 8 పేజీలు


# నిర్దేశించిన సమయంలోగా కేంద్ర సంక్షేమ - అభివృద్ధి పథకాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి, కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమేవేశపు హాలులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలును అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పేద ప్రజలు,రైతుల సంక్షేమానికి, గ్రామాలలో మౌలికసదుపాయాలకు ఎన్నోకార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన, ఫసల్ భీమా యోజన,పిఎం ఎంప్లాయిమెంట్ గ్యారంటీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సంసద్ ఆదర్శ్ యోజన, జల్ జీవన్ మిషన్, మాతృత్వ వందన యోజన, బేటీ బచావో, భేటీ పడావో, పరంపరాగత కృషి వికాస యోజన,గ్రామ సడక్ యోజన, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్,పిఎం పోషణ అభియాన్,తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాలు, టాయిలెట్ల నిర్మాణం, సమగ్ర శిక్ష కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, గ్రామ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో



మరిన్ని కార్యక్రమాలు వేతనాలు పద్దు కింద చేపట్టి పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని పనులు మంజూరయ్యే అవకాశం ఉందని, అధికారులు ఈ దిశగా కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, డిపిఓ అనురాధ, డిఆర్డిఏ పీడీ విజయరాజు,వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల జేడీ హబీబ్ భాష, నెహ్రూబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ, డీఈఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు, ఎంఐపి పీడీ రవికుమార్, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, డ్వామా పీడీ కె.వి. సుబ్బారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌కు ఎంపీ విజ్ఞప్తి

**దిల్లీ /ఏలూరు,సూర్యబ్యూరో :** ఏలూరు పార్లమెంటు పరిధిలో నేషనల్ హైవేస్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కలిసి నాలుగు సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎంపీ అందజేశారు. 216ఎ,365బీజీ,ఎన్‌హెచ్16పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు. లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు. చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం,రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్‌రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఖమ్మం నుండి దేవరపల్లి జాతీయ రహదారి 365 బిజీ గ్రీన్‌ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో సిహెచ్ 920150 నుంచి 930450 మధ్య ఉన్న పామాయిల్, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రహదారిని



నిర్మించాలని రైతుల తరపున ఎంపీ అభ్యర్థించారు. ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని, ప్రతిపాదిత సర్వీస్ రోడ్లు నిర్మించాలని వివరించారు. ఖమ్మం-దేవరపల్లి ఎక్స్‌ప్రెస్‌వే, నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత

- తరువాయి 2లో..

# నిబంధనలు తుంగలోకి - మద్యం షాపు ప్రజల మధ్యలోకి

## - బస్టాండ్‌ని ఆనుకొని షాపు - పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** మందు బాబులం మేము మందు బాబులంఅంటూ మందుబాబులుమందేసిచిందులేస్తున్నారు. నిబంధనలు ప్రకారంఆసుపత్రులకు,దేవాలయాలకు,బస్టాండ్లకు ,స్కూళ్లకు 100 మీటర్ల దూరంలోదుకాణాలు ఉండాలి. బుట్టాయిగూడెంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణం బస్టాండ్‌ని ఆనుకొని ఆసుపత్రుకి సమీపంలో ఉంది. మందుబాబులు మద్యం కొనుగోలు చేసి అక్కడే తాగి ఊగిసలాడుతూ బస్టాండ్‌లోకి వస్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఒకరిద్దరూబస్టాండ్ లోపలికితెచ్చుకొని మద్యం తాగుతుండటంతో ప్రయాణికులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పాఠశాల, కళాశాల విద్యార్థినిలు ఉద్యోగులు స్థానిక బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తుంటారు. నిబంధనలు పక్కన పెట్టి సెంటర్ మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై ప్రజలు,మహిళలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మద్యం షాపులుఊరుమధ్యలోనే ఏర్పాటు చేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లాటరీలోమద్యందుకాణాలు దక్కించు కున్న వ్యాపారులు కొత్త మద్యందుకాణాలను ఏర్పాటు చేసుకొనెందుకు షాపులు కోసం వెతుకుతున్నారా

- తరువాయి 2లో..



# పర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలు గుర్తించాలి

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలోపర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించి కార్యచరణను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంభందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజంఅధికారులతోజిల్లా టూరిజంఅభివృద్ధిపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటైన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. అలాగే వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా. సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు

- తరువాయి 2లో..

# దళితులను స్మశానవాటికకు వెళ్ళకుండా అడ్డుకోవడం తగదు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెంలో మామిడి తోట ఆరో వార్డు దళిత యువకుడు మరణించారు. శుక్రవారం ఉదయం ఖననం చేయడానికి పూర్వం నుండి ఉపయోగిస్తున్న స్మశాన వాటికకి వెలుచుండగా మానవతా హిందూ స్మశాన వాటిక, వాటికి సంబంధించిన కొంతమంది ఖననం చేయకూడదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ స్మశాన వాటిక మేము తరతరాల నుండి ఉపయోగించు కుంటున్నామని చెప్పిన దళితులను స్మశాన వాటిక కి సంబంధించిన మానవత సంస్థ సభ్యులు అడ్డగించారు. దీంతో దళితులు ఆగ్రహంతో స్మశానం దగ్గర ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు,దళిత సేన రాష్ట్ర కోఆర్డినేటర్ గుంపుల సత్య కృష్ణ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాపాక వెంకటేశ్వరరావు మద్దతు తెలియజేశారు. దీంతో దళితులకు వారికి మధ్య వాదోపవాదనలు చిన్నపాటిఘర్షణ చోటుచేసుకున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి తాడేపల్లిగూడెం రెవిన్యూ డివిజన్ అధికారి, తాసిల్దార్, టౌన్ సిఐ చర్చల జరిపి వారం రోజుల్లో దళితులకు స్మశాన కేటాయిస్తామని హామీ ఇచ్చారు.



దీంతో దళితులు ఆందోళన విరమించి మృతదేహాన్ని వేరే చోట ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో నరెడ్ల వీరయ్య జంగం విక్టరీ వెంకటేష్, రాపాక నాని,రాపాక దుర్గారావు, మత్రిపూడి ఏసు, వెంటపాటి రాజు,ఎం యోహాను, ధనాల అప్పారావు, ధనల రాజేషు, రాపాక చిన్న, మరియమ్మ, చోళ వెంకటేష్, పీతల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అన్న సమారాధన

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం 19వ వార్డు భాగ్య లక్ష్మి పేటలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు శ్రీ కనకదుర్గ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల్లో అమ్మవారికి ప్రతి రోజు నిత్య పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. దానిలో



భాగంగా ఈరోజు సుమారుగా 5000 మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ సభ్యులు,భాగ్యలక్ష్మి పేట ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొర్రెల శ్రీధర్ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని దానాలలోకి అన్నదానం గొప్పదని అందుకే వివిధ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పరిపాటిగా సాగుతుందని శ్రీధర్ తెలియజేశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాం

**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణ మోహన్ అన్నారు. మండలంలోని తాడితోట నుండి బుట్టాయిగూడెం వరకు రూ. 6 లక్షల వ్యయంతో 1.25 మీటర్ల



సీసీ రోడ్డుకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన తెలిపారు. ఏళ్ల తరబడి అధ్వానంగా ఉన్న రోడ్డుకు త్వరలో మోక్షం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కైగల సూరిబాబు,క"రాటం సునీల్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**పెదవేగి మేజర్ న్యూస్ :** పెదవేగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ తాత రమ్య అధ్యక్షతన




ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి పనుల ఎంపిక పూర్తి చేయడం జరిగిందని, కొన్ని గ్రామాలలో పనులను ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే మండలంలోని వివిధ శాఖల అధికారులు ఇప్పటివరకు జరిగిన, జరుగుతున్న పనులను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భ్రమరాంబ, వైస్ ఎంపీపీ ఎం ఉమాదేవి, ఈఓపిఆర్డి షరీఫ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాణసంచా పేలి ముగ్గురికి గాయాలు

**పెదపాడు,మేజర్‌న్యూస్:** వీరమ్మకుంట గ్రామంలో ఒక చేపల చెరువుల వద్ద దీపావళి బాణసంచా పేలి ముగ్గురికి గాయాలయ్యాయి. ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## నేషనల్ హైవేల సమస్యల పరిష్కారానికి చర్యలు

మొదటిపేజి తరువాయి

హైవేచింతలపూడిమండలం గురుబట్ల గూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని ఎంపీ కోరారు. గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు జాతీయ రహదారిలో అత్యంత ప్రాధాన్యతగాపరిగణిస్తూచర్యలు తీసుకోవాలని విన్నవించారు..సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా పప్,కప్ నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి-కొవ్వూరు సెక్షన్‌లో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఓవర్‌బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు,స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్‌ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్,ఎన్‌ఫోర్స్ మెంట్‌ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఉంగుటూరు నియోజక వర్గంలోనిగుండుగొలను, భీమడోలు, కూరెళ్ల గూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణ పురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామిగుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీపుట్టా మహేష్ కుమార్ చైర్మన్‌కు వివరించారు.

## నిబంధనలు తుంగలోకి - మద్యం షాపు ప్రజల మధ్యలోకి

మొదటిపేజి తరువాయి

లేక వెతుకుతున్నామంటూ రోజులు గడుపుతరా! లాటరీ ద్వారా షాపు దక్కించుకున్న యజమానులు వారే ఉంటారా లేక తమ లైసెన్స్ లను వేరే వారికి ఇచ్చేందుకు బేరసారాలు చేస్తున్నారా పలు అనుమానాలను ప్రజల నుండి వస్తున్నాయి. బేరసారాలు ఒకవైపు షాపు దొరకలేదని సాకుతో నిబంధనలు తుంగలో తొక్కి సెంటర్లోనే ఏర్పాటు చేయడం మరో సాకుగా చూపిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని షాపులు చేతులుమారే అవకాశాలు లేకపోలేదనిఅంతవరకుసెంటర్లోనేషాపు నడిపిస్తుంటారని మందుబాబులు అభిప్రా యాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలంటే అనేక నిబంధనలు ఉంటాయని మద్యం షాపులకుఎటువంటి నిబంధనలు ఉండటం లేదని అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సెంటర్లో ఏర్పాటు చేసినమద్యం దుకాణాన్నివేరేప్రాంతానికితరలించాలని కోరుకుంటున్నారు.

## పర్యాటకం అభివృద్ధికి అనువైన ప్రదేశాలు గుర్తించాలి

మొదటిపేజి తరువాయి

తాత్కాలిక గదులను ఏర్పాటు,మరుగుదొడ్లుఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాజాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన కొల్లేరు నేత రామరాజు

**ఆయన హయాంలోనే కొల్లేరు అభివృద్ధి**
**ఆయన ప్రవేశ పెట్టిన నాడు - నేడు పథకం ప్రశంసనీయం**

**తాడేపల్లి /ఏలూరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కొల్లేరు నేత మోరు రామరాజు ఆయన కుమారుడు విజయ్ శుక్రవారం తాడేపల్లిలో కలుసుకున్నారు. జగన్ హయాంలోనే కొల్లేరు పరివాహక ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, కొల్లేరు ముంపునకు గురికాకుండా నాడు అధికారులతో సర్వే చేయించి చర్యలు తీసుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొల్లేరు నేత మోరు రామరాజుపేర్కొన్నారు. తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మాజీ మంత్రి కారుమురి నాగేశ్వరరావుతో కలిసి కొల్లేరు నేత మోరు రామరాజు ఆయన కుమారుడు విజయ్ పుష్పగుచ్చాలు అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు

. పదవులు ఆశించకుండా పార్టీ పట్ల అంకిత భావంతో రామరాజు చేస్తున్న కృషిని జగన్ అభినందించారు. ఈసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ కొల్లేరు ప్రాంత ప్రజల మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు. రామరాజు జగన్ తో మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజల నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ వరద ముంపు సాకుతో కొల్లేరు ప్రాంతాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దిగువ కాంటూర్లో ఆక్రమణలకు, దౌర్జన్యాలకు అంతులేకుండా పోయిందన్నారు. కొల్లేరు





ప్రాంతాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వానం పలికారు. అందుకు జగన్ అంగీకరించి త్వరలోనే తాను వస్తానని హామీ ఇచ్చారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న అయిదేళ్ళల్లో ప్రభుత్వ పాఠశాలల తోపాటు వైద్యశాలల బాగోగుల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలుచేసిన నాడు - నేడు పథకం ప్రశంసనీయమని కొనియాడారు.

శిథిలావస్థలో ఉన్న తరగతి భవనాలు, ఆసుపత్రుల ఆధునికీకరణకు నాడు జగన్ సంకల్పించారన్నారు. నాడు నవరత్నాలతో పేద ప్రజల ఇంటి ముంగిటకే అనేక సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. రానున్న కాలంలో కొల్లేరు ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి దోహదపడాలని జగన్ ప్రోత్సహించారని రామరాజు చెప్పారు. కొల్లేరు ప్రాంత సమస్యలపై ప్రజలతో అలాగే నాయకులతో ఎప్పుడు వచ్చినా తనను నేరుగా కలుసుకోవచ్చునని జగన్ తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సిదిరి అప్పలరాజు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జగన్ వ్యక్తిగత న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డిఇంకా ఎమ్మెల్సీలు, ఆడపడుచులతో రామరాజు కలిసి వారితో కాసేపు ముచ్చటించారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచొద్దు






– సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

**భీమవరం,మేజర్ న్యూస్:** ఇంధనం సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయవద్దని, వేస్తే ప్రజాప్రతిఘటన తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఎంహెచ్చరించింది. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా. విద్యుత్ సంస్థలు బిల్లుల రూపంలో విద్యుత్ వినియోగదారులకు అదనంగా వేద్దామనుకుంటున్న 20వేల కోట్ల రూపాయలు భారాలు ను వేయొద్దని డిమాండ్ చేసారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అడ్డుగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందని విమర్శించిన చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన చంద్రబాబు నేడు విద్యుత్ సంస్థల ప్రతిపాదన అంగీకరించడానికి సిద్ధపడటం తీవ్రంగా తప్పుపట్టారు ఇంధనం సర్దుబాటు పేరుతో 8114కోట్లు ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో 11826 కోట్లు ప్రజలపై భారాలు వేయాలనుకోవడం దారుణమన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు ఫలితమే ఈ విద్యుత్ భారాలనీ ఈ సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని కోరారు. అనంతరం భీమవరం విద్యుత్తు సబ్ స్టేషన్ ఏఈ వర్మకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించింది. ఈ కార్యక్రమంలో భీమవరం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు,ఆకుల హరేరామ్,ఎం వైకుంఠం,డి.కళ్యాణి,చల్లబోయిన వెంకటేశ్వర రావు, కె.వెంకటేశ్వరరావు, బిఆంజనేయులు,డి. త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు .

## రైతులు, భూ యజమానుల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు



**నర్సాపురం రూరల్,మేజర్న్యూస్:** రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేసేందుకు రెవిన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో దాసి రాజు తెలిపారు. గ్రామసభల్లో భాగముగా మండలంలోని గొంది గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించారు. తాసిల్దార్ రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సభకు ఆర్డీవో దాసిరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పి దాలను సరిచేసి, రైతులకు న్యాయం చేసేందుకు సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు, భూ యజమానులకు ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ ఈ సభల ద్వారా నివృత్తి చేసుకొని, పరిష్కారం పొందాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని, వారి ద్వారా పరిష్కరించుకోవాల న్నారు. ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి గొంది గ్రామం వచ్చిన దాసిరాజుకు సర్పంచ్ అంజిబాబు, యర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు. ఈ సభలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిదులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి పోటీకి విద్యార్థుల ఎంపిక



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** చెకుముకి మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదర ప్లస్ విద్యార్థుల టీము ప్రథమ స్థానాన్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం సురవరం విద్యార్థుల టీం ద్వితీయ స్థానాన్ని మరియు ప్రైవేటు పాఠశాల విభాగంలో హీల్ పేరడైజ్ పాఠశాల ప్రథమ స్థానాన్ని,ఎస్ వి పబ్లిక్ స్కూల్ పాఠశాల ద్వితీయ స్థానాన్ని పొందినట్లు ఆగిరిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పి పుష్పలత తెలిపారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. గెలపొందిన వారికి శ్రీ వెంకటేశ్వర పాఠశాల(అగిరిపల్లి) ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రూ ఆఫ్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం నిరసన

**నరసాపురం,మేజర్ న్యూస్:** ట్రూ ఆఫ్ విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేశారు శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు,పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పరిపాలన కాలంలోనే ప్రజలపై విద్యుత్ బారాలను మోపుతుందన్నారు.గతంలో వాడుకున్న విద్యుత్తుకు నేడు బిల్లులు వేసే విధానం ఏమిటని ప్రశ్నించారు.

చార్జీలలో ఇంధనం సర్దుబాటు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బారాలను మోపడం అన్యాయం అన్నారు. ఎన్నికలలో గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు అధిక ధరలు తగ్గిస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజల పైన 20వేల కోట్ల రూపాయల విద్యుత్ బారాలను మోపుతుందని విమర్శించారు.మరొకపక్క కార్పొరేట్లకు వరాలు కట్టబెడుతూ ప్రజల పైన భారాల మోపే విధంగా విద్యుత్ సంస్కరణ ప్రభుత్వం చేపడతాం ఎవరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా




కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ,పట్టణ కమిటీ సభ్యులు నోములకొండ,జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి బాబ్జి, పట్టణ నాయకులు పున్నాన్ని అప్పలనాయుడు, బుడితి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో ఇబ్బందులుంటే సంప్రదించండి

– తాసిల్దార్ సందీప్ గౌడ్





**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** భూములు రీ సర్వేలో రైతులకు ఎటువంటి అనుమానాలు ఉన్నా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించవచ్చుని తాసిల్దార్ సందీప్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కామయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని బొత్తప్పగూడెం గ్రామంలో సర్పంచ్ బోడిక భోగేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ గతంలో భూములను రి సర్వే చేశామని ఆ భూములపై ఎటువంటి అనుమానాలు ఉన్న రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు. తమకున్న అనుమానాలను నివృత్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాధాకృష్ణ, వీఆర్వోలు అశోక్, పాషా. సర్వేయర్ అబ్రార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్య -క్రీడలను సమన్వయం చేసుకోవాలి



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యను – క్రీడలను సమన్వయం చేసుకొని విద్యాభ్యాసాన్ని పరిపూర్ణం గావించాలని జాతీయ అథ్లెటిక్స్ కోచ్,ద్రోణచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ అన్నారు. మండలంలోని తోటపల్లిలో గల హీల్ స్కూల్కు చెందిన విద్యార్థులు ఇటీవల జరిగిన చెకుముఖి సైన్స్ సంబరాలు –2024 లో ప్రథమ స్థానం సాధించిన సందర్భముగా శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసం, శరీర ధ్రుఢత్వం,పోటీతత్వం, పట్టుదల, నిర్ణయాలు తీసుకోగలిగిన సామర్థ్యం పెరుగుతాయాన్నారు. ఉద్యోగ మరియు ఉపాధి రంగాలలోనూ, దేశానికి పేరు, ప్రతిష్టలు సాధించడము లోను క్రీడల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, అథ్లెటిక్స్ కోచ్ శ్రీనివాస రెడ్డి, హీల్ అంధ పాఠశాల ఇన్స్ట్రక్టర్ ఎస్. రుష్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత వెంకటేశ్వరరావు మృతికి ఎంపీ సంతాపం



**ఏలూరు,మేజర్ న్యూస్:** చింతలపూడి తెలుగు దేశం పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు మృతి తనను కలచి వేసిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి వెంకటేశ్వరరావు చేసిన కృషిని, సేవలను స్మరిస్తూ వారికి అశ్రు నివాళి అర్పిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి. అంకిత భావంతో పనిచేసిన వెంకటేశ్వరరావును కోల్పోయినందుకు బాధగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడి శుక్రవారం తుది శ్వాస విడిచిన వెంకటేశ్వరరావు లాంటి సీనియర్ నాయకుడిని కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఎంపీ వెల్లడించారు. పోలీసు బాబాయ్గా ఆప్యాయంగా పిలుచుకునే వెంకటేశ్వర రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

# రామకోటి రామాలయంలో చోరీ
# ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే 'బడేటి'



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రామకోటి రామాలయంలో చోరీ జరిగింది. తాళాలుపగులగొట్టిహుండీలోని నగదు ఎత్తుకెళ్లిన దొంగలు. సీతారాముల విగ్రహానికి అలంకరించిన బంగారు,వెండి వస్తువులు చోరీకి గురైన వైనం. సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరిస్తున్న డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం,ఏలూరు 1వపట్టణ సిఐ జి.సత్యనారాయణ కేసుదర్యాప్తు ప్రారంభించారు. – దేవాలయాల్లో దొంగతనాల కట్టడికి కఠిన చర్యలు – దేవాలయాల్లో దొంగతనాల కట్టడికి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. స్థానిక అగ్రహారం పేరయ్య కోనేరులోని రామకోటి ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీరామ మందిరంలో చోరీ జరిగిన విషయాన్ని కమిటి సభ్యుల ద్వారా తెలుసుకున్నఎమ్మెల్యేచంటి ,హుటాహుటిన రామమందిరానికి చేరుకున్నారు. పోలీసులను అప్రమత్తం చేశారు. ఆలయాన్ని పరిశీలించారు. ఏలూరు 1టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో అప్పటికే అక్కడికి చేరుకున్న క్లూస్ టీం,డాగ్‌స్క్వాడ్ బృందాలు ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యాయి.అనంతరం ఈ వ్యవహారంపై మాట్లాడిన ఎమ్మెల్యే చంటి, చెడు వ్యసనాలే కొందర్ని చెడు మార్గంలో పయనించేందుకు ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నారు.చోరీకి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐ సత్య నారాయణ మాట్లాడుతూ రామాలయంలో జరిగిన చోరీ వ్యవహారంలో అమ్మవారి బంగారు మంగళసూత్రాలు, వెండివస్తువులు దొంగలు అపహ రించినట్లు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కొట్టు మధు వెంకట్రావు,కొట్టు మనోజ్,10వ డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళీకృష్ణ,చోడే బాలు, రామకోటి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నిర్లక్ష్యానికి బలయ్యేదెవరో?



– అడవిని తలపిస్తున్న విద్యుత్తు మోటార్ స్టార్టర్ బాక్స్

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** అధికారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోరా? జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం స్విచ్ ఆన్ చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగించే విద్యుత్ మోటార్ స్టార్టర్ బాక్స్‌ను నిర్లక్ష్యంగా నేలపై వదిలేసి ఆ ప్రాంతమంతా అడవిని తలపించేలా తయారైన కనీసం దాని గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. జీలుగుమిల్లి గ్రామపంచాయతీ పరిధిలో జీలుగుమిల్లిలో రైస్ మిల్ ఆవరణలోని గ్రామపంచాయతీ విద్యుత్ మోటారుకు వెళ్లే విద్యుత్ లైన్ స్టార్టర్ బాక్సులను నేలపై మట్టిలో పడేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోరా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

నిత్యం స్విచ్ ఆన్ చేసి నీటిని సప్లై చేసే సిబ్బందికి జరగరానిది జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. అధికారముంది నిధులు అందు బాటులో ఉన్న కనీసం బాధ్యత లేదు అంటూ ఎద్దేవ చేస్తున్నారు. ఇతర ప్రాంతాలలో అయితే చూచి చూడనట్లు వ్యవహరించినా పర్లేదు విద్యుత్తు లైను వద్ద ఇటువంటి నిర్లక్ష్యం పనికిరాదంటూ హేతువు పలుకుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధి కారులు స్పందించి మోటార్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి స్టాటర్ బాక్స్‌కు విద్యుత్ లైన్‌కు సరైన రక్షణను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి : ఎఎస్పి





**ఏలూరు,మేజర్ న్యూస్:** అదనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు శుక్రవారం స్థానిక అమీనాపేట వద్ద గల శ్రీ సురేష్ చంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థిని,విద్యార్థులతో పోలీస్ కళ్యాణ మండపం నందు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లా డుతూ విద్యార్థినీ,విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, నేటి సమాజంలో కార్పొరేట్ విద్యావ్యవస్థ వచ్చిన తర్వాత విద్యలో అనేకమైనటువంటి మార్పులు సంభవించాయని,100శాతం మార్కులు వస్తేనే సంపూర్ణమైనటువంటి విద్యను అభ్యసించినట్లు కాదని 40శాతం వచ్చినటువంటి విద్యార్థులలో ఎక్కువ పరిజ్ఞానం కలిగి ఉంటారని అన్నారు. విద్యార్థిని,విద్యార్థులు చదివే సమయంలో పోటీ తత్వాన్ని అలవరచుకుని ప్రక్కవారికి మంచి మార్కులు వస్తే నాకు ఎందుకు రాకూడదు అని ఆలోచించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించాలని కోరారు. 20 సంవత్సరాలు పాటు ఇష్టపడి చదివితే 80 సంవత్సరాలు పాటు సుఖ పడతారని ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రుల తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా గురువుల వద్దనే కాలం గడుపుతారని ఏదైనా పాఠలలో వారికి సందేహాలను ఉంటే గురువుల వద్ద సందేహాలను నివృత్తి చేసుకొని విద్యను పరిపూర్ణముగా అభ్యసించాలని అన్నారు.

## దత్తత తీసుకున్న పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలి

– పిల్లలను చట్టబద్ధంగా తీసుకోవచ్చు : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** దత్తత తీసుకున్న పిల్లలకు బంగారు భవిష్యత్ ను అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏలూరు శిశుగృహం ద్వారా బేబి మహిమ 5 నెలల చిన్నారిని తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు చెందిన జగ్ మిదర్ సింగ్, సోనాల్ కౌర్ అనే దంపతులకు కారా నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ వారి సమక్షంలో దత్తత ఇవ్వడం జరిగింది. ఈ దంపతులు 2020లో ఆన్ లైన్ ద్వారా కారా నిబంధనలమేరకు దత్తతకోసం ధరఖాస్తు చేసుకొనియున్నారు. దత్తతకు ప్రతిపాధించిన బేబి మహిమను తమకు దత్తత కోసం కోరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ దత్తత తీసుకున్న చిన్నారికి విద్యాబుద్ధులు అందించి బంగారు భవిష్యత్ కల్పించా లని సూచించారు. అనాధ పిల్లలకు బంగారు భవిష్యత్ ను అందించేందుకు ప్రభుత్వం చట్టబద్ధంగా పిల్లలను దత్తత ఇస్తుంద న్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కె.ఎ.వి.ఎల్. పద్మావతి, డిసిపివో సిహెచ్ సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డీఈగా ప్రవీణ్ చంద్ర





నరసాపురం,మేజర్ న్యూస్ : మున్సిపల్ డిఈగా వి ప్రవీణ్ చంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆ యన విజయవాడ నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ఆర్ రమేష్ బాబు విజయవాడ బదిలీఅయ్యారు. బాధ్యతలు చేపట్టిన డి.ఈ మున్సిపల్ కమీషనర్అంజయ్యని, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణలకు పుష్పగుచ్చాలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరు ఇరువురితో డిఈ కొద్దిసేపుముచ్చటించారు.నర్సాపురం పట్టణంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిరోధంపై అవగాహన



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక జివిఎస్‌విఆర్ ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పాఠశాల ప్రతిజ్ఞసమయంలో ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ నిమిషానికి ముగ్గురు బాలికలు బలవంతంగా పెళ్లిబంధంలో చిక్కుకుంటు న్నారని, బాల్య వివాహాలను 1929లోనే నిషేధించిందని. బాల్యవివాహాలు భవితకు అవరోధాలు. బాల్యానికి శాపం బాల్య వివాహాలని విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత చట్టం ప్రకారం 21 సంవత్సరాల అమ్మాయిలకు. 25 సంవత్సరాల అబ్బాయిలకు వివాహం చేయాలని చట్టం చెబుతుంది.

అనంతరం విద్యార్థులతో బాల్యవివాహ నిరోధక ప్రతిజ్ఞ చేయించాము. బాల్యవివాహాలు లేని పశ్చిమగోదావరి జిల్లాగా సృష్టిద్దాం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ. భవాని దుర్గ. శశికళ.త్రిమూర్తులు పాల్గొన్నారు.

# సాంకేతికతను ఉపయోగించి మెరుగైన సేవలు



## – మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలోని పట్టణాల్లో సాంకేతికతను ఉపయోగించి మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలను అందిపుచ్చుకొని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణాల్లో మేలైన సర్వీస్‌లను అందించేందుకు సాంకేతికను ఎలా వినియోగించుకోవచ్చునో ఆలోచింప చేయలన్నారు.దీనికొరకు ఇతర రాష్ట్రాల్లోని మున్సిపాలిటీల్లో సాంకేతికతను అమలు చేస్తున్న తీరును తెలుసుకొని వాటిలో ఉత్తమంగా ఉన్న వాటిని మన జిల్లాలో అమలు చేయాలని సూచించారు. భీమవరం పట్టణంలో గుర్తించిన 11 పార్కులను వాటికి ఉన్న స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. 21వ వార్డులో ఉన్న ఎడ్వర్డ్ ట్యాంక్ పార్క్ నందు బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలన్నారు. వార్డు ఏమినిటి సెక్రటరీలు,వెల్ఫేర్ సెక్రెటరీలుప్రతి మంగళ, గురువారాల్లో పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో వేల్పూర్‌లో నిర్వహి స్తున్న మహిళా మార్టును తణుకు పట్టణానికి మార్పు చేయాలని ఆదేశించారు. ఈసమా వేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ము న్సిపల్ కమిషనర్లు భీమవరం కె.రామచంద్ర రెడ్డి,తాడేపల్లిగూడెం ఎం.యేసుబాబు,తణుకు టి.రామ్ కుమార్, పాలకొల్లు బి.విజయ సరోహి, నరసాపురం ఎం.అంజయ్య, ఆకివీడు నగర పంచాయతీ జి.కృష్ణమోహన్, భీమవరం మున్సిపల్ డీఈ త్రినాధ రావు,టౌన్ ప్లానింగ్ అధికారి ఎం.శ్రీ లక్ష్మి, డి.ఈలు,ఏఈలు, టిపివోలు,ఏసిటీలు,ఏవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు,పాల్గొన్నారు.

# దోపిడి దొంగ అరెస్టు - బంగారు నగలు స్వాధీనం

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గాంధీనగర్, 20వ వార్డుకు చెందిన రవ్వ ఉమా మహేశ్వరి స్థానిక జానకి హాస్పిటల్‌లో పగటి సమయములో నర్స్‌గా పని చేస్తూ, రాత్రి 108 అంబులెన్స్ మీద నర్స్‌గా పనిచేస్తు న్నారు. ఈ నెల ఒకటో తేదీ రాత్రి సుమారు 3 గంటలకు, ఫిర్యాదుదారురాలు ఇంటికి తాళం వేసి, తన పిల్లలను తన మరదల ఇంట్లో వదిలి, అంబులెన్స్‌పై డ్యూటీకి వెళ్లారు. 2వ తేదీ 9:30 గంటల డ్యూటీ ముగించుకుని ఇంటికి వచ్చేసరికి ఇంటి గేట్ వేయబడి, మెయిన్ డోర్లు తెరిచి ఉండటంతో, కంగారుగా ఇంట్లోకి వెళ్ళి చూడగా రెండు ఇనుప బీరువాలను తెరచి ఉన్నాయి.అందులో ఉన్న సుమారు 122 గ్రాముల బంగారు ఆభరణాలు,100 గ్రాముల వెండి వులు, దొంగిలించుకొని పోయినట్లుగుర్తించారు.వెంటనే పోలీసులకుఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు ప్రణాళిక బద్ధంగా ముద్దాయిన అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం ఉదయం రైల్వే స్టేషన్ రోడ్, 30 వార్డ్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద అరెస్టు చేసి, ఇతని వద్ద నుండి 71.47బరువుగల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.వాటి విలువ రూ.1,42, 940లు ఉంటుందని డిఎస్పి మురళి కృష్ణ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం మండలం చింతడ గరువు గ్రామంకి చెందిన మండెల నాగ భాస్కరరావు ఈ దొంగతనం చేసినట్లు ఆయన తెలిపారు.



ఇతని పై పాలకొల్లు టౌన్, పాలకొల్లు రూరల్, భీమవరం ? టౌన్ నర్సాపురంలలో 15 కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఈ కేసులో మరొక ముద్దాయి ఉన్నట్లు అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పట్టణ సీఐ వియాదగిరి, ఎస్సైలు సిహెచ్ జయలక్ష్మి,ఎన్ ముత్యాలరావు టౌన్ సిబ్బంది వేణుగోపాల రావు,జి శ్రీనుబాబు,తదితరులు పాల్గొన్నట్లు డీఎస్పీ తెలిపారు.వీరిని ఆయన అభినందించారు.

# రీసర్వే సభలను సద్వినియోగం చేసుకోవాలి




## – జెసి రాహుల్ కుమార్ రెడ్డి

**కాళ్ళ,మేజర్ న్యూస్ :** రైతులు, భూ యజమానులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీసర్వే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాళ్ల మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు.

రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు. తాహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ,సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తాహసిల్దార్ జి.సుందర్ సింగ్, మండల సర్వే ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో, గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ,ఆర్డిఓ



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం,తూఫాను ప్రభావం వల్ల నరసాపురం,మొగల్తూరు మండలంలో సముద్ర తీరం ముందుకు రావడంతో అక్కడ ఉన్న పెదమైన లంక,చిన్న లంక,బియ్యపుతిప్ప పేరుపాలెం గ్రామస్థులు భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, ఆర్డీవో దాసిరాజుతో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ నివసిస్తున్న ప్రజలను పరామర్శించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అధికారులతో చర్చించి, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు.తీర ప్రాంత ప్రజలకు ఒక ఎమ్మెల్యేగా కాకుండా మీకుటుంబ సభ్యుడిలా ఏ సమయంలో నైనా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు ఆందోళన



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: ఇసుక ట్రాక్టర్లు రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని రెవెన్యూ అధికారులు అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపణలు. ఇసుక కొరత వలన తామంతా డ్రైవర్లు,తాపీ పనివారు , కూలీలు రోడ్డున పడ్డామంటూ ఆవేదన చెందుతు ఒంటిపై డీజిల్ పోసుకొని నిరసన వ్యక్తం చేసిన ట్రాక్టర్ డ్రైవర్. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,టీడీపి నాయకులు నిరసనకారులతో మాట్లాడి సముదాయించారు.

# శ్రీశ్రీ కళావేదిక కళాజాతాకు చింతలగరువు పాఠశాల హెచ్‌యం , విద్యార్థులు



**పోడూరు,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి 28 ప్రపంచ రికార్డులను సాధించిన సాంస్కృతిక సామాజికసేవా సంస్థ శ్రీ కళావేదిక ద్వారా డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం 19,20 తేదీలలో ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లి గూడెంలో బుద్దాల కన్వెన్షన్ హాలు నందు నిర్విరామంగా 24 గంటల పాటు జరిగే 'ప్రపంచ తెలుగు సాహితీ కళాజాత' కార్యక్రమానికి పాల్గొనేందుకు పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయుడు,తెలుగు కవి,రచయిత,కొల్లాబత్తుల సూర్యకుమార్‌కు ఆహ్వానం అందిందని, ఈయనతో పాటుగా పాఠశాల విద్యార్థినులు రాపాక అమృత వర్షిణి,గుడాల టాబు శ్రీలక్ష్మి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనున్నారని ఆయన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సాహితీ యజ్ఞంలో పాల్గొనేందుకు తనను,తమ పాఠశాల విద్యార్థులను భాగస్వామిగా చేసినందుకు శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కమిటీ అద్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, జాతీయ కమిటి కన్వీనర్ కొల్లి రమావతి,కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలి

## – విత్తన రైతులకు సీడ్ కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలి



**నూజివీడు,మేజర్ న్యూస్:** మొక్కజొన్న విత్తన రైతులకు సీడ్ కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలని, మొక్కజొన్న సీడ్ కంపెనీల మోసాలు అరికట్టాలని, విత్తన రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,ఆంధ్రప్రదేశ్ విత్తన రైతుల సంఘం ఆధ్వర్యంలో నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం,వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం ముందు శుక్రవారం విత్తన రైతులు ధర్నా నిర్వహించారు. మొక్కజొన్న విత్తన రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నా ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా మొక్కజొన్న విత్తన ఉత్పత్తి పంట సాగు జరుగుతున్నదని చెప్పారు. మొక్కజొన్న విత్తన కంపెనీలు ఆర్గనైజర్ల ద్వారా రైతులకు మొక్కజొన్న విత్తనాలు ఇస్తున్నారన్నారు. కంపెనీలు చెబుతున్న దిగుబడులు రాక ప్రతి ఏటా విత్తన రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు ఇచ్చే సందర్భంలో చెబుతున్న దిగుబడులకు పంట సాగు చేసిన తర్వాత వచ్చే దిగుబడులకు సంబంధం ఉండడం లేదన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజు మాట్లాడుతూ నేటికీ చాలాచోట్ల విత్తన రైతులకు పంట బకాయిలు అందలేదన్నారు. రైతులను మోసగించడం తగదన్నారు. ధర్నా అనంతరం సబ్ కలెక్టర్ ఆఫీస్ ఏవో ఉదయ భాస్కరరావు కు,ఏడిఏ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు,మండల అధ్యక్షులు ఎం.లెనిన్,మండల కార్యదర్శి పాలేటి సుభాష్ చంద్రబోస్, రైతు సంఘం, విత్తన రైతుల సంఘం నాయకులు బి.రాంబాబు, బి.గోవర్ధన రావు, ఆర్. మరియదాసు,పి.శోభనాద్రి, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంఖుస్థాపన చేసిన కూటమి నాయకులు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** రాచపట్నం గ్రామంలో సిసి రోడ్లకు శంఖుస్థాపన చేసిన కూటమి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన పల్లె పండుగ – వారోత్సవాల సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలతో కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలో నరేగా నిధులతో మంజూరైన సీసీ రోడ్లుకు శంఖుస్థాపన చేసిన ఎన్డీయే కూటమి నాయకులు,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,మాట్లాడుతూ పల్లెలకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకె దక్కుతుందని, గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు ప్రవేశ పెట్టి గ్రామాల రూపురేఖలు మార్చడం అభినందనీయం అని, అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాల్లో గత ప్రభుత్వం ఎన్‌డిఎ కూటమి ఒకటే



పాలకొల్లు,మేజర్ న్యూస్: వైసీపీ ప్రభుత్వం హయాంలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ షాపుల్లో అమ్మకాలు సాగించారు, ప్రస్తుత ఎన్డి ఏ ప్రభుత్వం మద్యం పాలసీని పూర్తిగా మారుస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, లాటరీ సిస్టం ద్వారా షాపులు దక్కించుకున్న యాజమాన్యాలు అప్పటి ప్రభుత్వం రేట్లు ఎమ్మార్పీలుగా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు, దీంతో మద్యం ప్రియులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు,సిండికేట్‌గా అధిక ధరలు అమ్మే అవకాశాలు కూడా లేకపోలేదని గత తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో అదే విధంగా జరిగా యని కొందరు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలి





## – మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయి మరింత పెరగాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ కస్తూరిబా మున్సిపల్ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల ,ఫోర్ట్ మోడల్ స్కూళ్లలోని మధ్యాహ్న భోజన పథక అమలుపైన శుక్రవారం తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనం నందు ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణం, మంచినీటి సౌకర్యాలు పరిసరాల పరిశుభ్రత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫోర్ట్ మోడల్ పాఠశాల నందు ఉపాధ్యాయుల పనితీరు, పరిసరాల పరిశుభ్రత పైన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు పిల్లల చదువులతో పాటు వారి ఆరోగ్యము,సంరక్షణ పైన ప్రత్యేక దృష్టి చూపాలని సూచించారు. తాను తరచూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల స్థాయి మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తానని, లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు పాల్గొన్నారు.

# ఎంత పని చేసావు చంటి ? చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



నర్సాపురం,మేజర్ న్యూస్ : శ్రీ వై. యన్ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనివాస్ ఉలిశెట్టి హీరో గా నటించిన తొలి చిత్రం “ఎంత పని చేసావ్ చంటి” సినిమా ప్రమోషన్‌లో భాగంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్. కనకారావు, డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, కళాశాల పూర్వ విద్యార్థి ఉలిశెట్టి నాగరాజు చేతులమీదుగా సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉలిశెట్టి నాగరాజు మాట్లాడుతూ అక్టోబర్ 25 వ తేదీన సినిమా రిలీజ్ అవుతుందని, అక్టోబర్ 19 వ తాసాయంత్రం 5.00 గంటలకు శ్రీ వై. యన్ కళాశాల ఆడిటోరియంలో మూవీ ఆడియో ఫంక్షన్ అండ్ జబర్దస్త్ టీంతో సందడి జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ మన కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనివాస్ ఉలిశెట్టి హీరోగా నటించిన సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ వెంకటేశ్వరరావు



పెదవేగి,మేజర్‌న్యూస్ : చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పెదవేగి సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎస్ఎంసి పాఠశాలలో విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండే విద్యార్థులు సమాజం,చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బాల బాలికలు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పట్ల తగు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే రామకృష్ణ, శ్రీనివాస రావు, పాఠశాల హెచ్ఎం నాగేంద్ర, ఉపాధ్యాయులు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

### పరిమితికి మించి బస్సులో విద్యార్థులు - తల్లిదండ్రుల ఆందోళన






**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి గ్రామంలో ఏలూరు రామచంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల బస్సును అడ్డుకున్న గ్రామస్తులు. తమ పిల్లలను తీసుకువెళుతున్న బస్సులు కండిషన్‌పై తల్లిదండ్రుల ఆందోళన చెందారు. బస్సుల్లో 25 నుంచి 40 వరకు సీటింగ్ సామర్థ్యం ఉండగా 60 మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్న వైనం.

ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగే అవకాశం. పరిమితికి నుంచి విద్యార్థులను బస్సులో ఎక్కించు కోవడంతో గతంలో చొదిమెళ్ళ, వేగవరం రోడ్డులో కళాశాల బస్సు ప్రమాదం,ఎటువంటి ప్రాణ నష్టం జరగని వైనం. ఆర్టీఏ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వేలకు వేలు ఫీజు కడుతున్న తమ పిల్లలను పరిమితికి మించి బస్సులో ఎక్కించుకొని కళాశాల యాజమాన్యం తీసుకు వెళ్తున్నారని, ఆందోళన చేసిన విద్యార్థి తల్లిదండ్రులు.

# అభివృద్ధికి సహకరించండి - అవినీతిని నిలదీయండి





## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు

**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అభివృద్ధి విషయంలో ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించాలని,ఏ స్థాయిలో అవినీతి జరిగినప్రజలు నిలదీయాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఆరుళ్ల, పడమర విప్పర్రు గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన రెండు గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజలతో మమేకమై మాట్లాడారు. పడమర విప్పర్రు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సాక్షిగా విప్పరు గ్రామాన్ని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ముందు వరుసలో నిలబెడతానని హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రూపు తగాదాలతో అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని ఆయన కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని అవసరమైతే ప్రజా సహకారంతో అభివృద్ధి చేసేందుకు తన సొంతనిధులు కూడా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నానని అందరూ సహకరించాలని ఆయన కోరారు. విప్పర్రు గ్రామం వెళ్లేందుకు గంట సమయం పైగా పట్టిందని రోడ్డును త్వరితగతిన పూర్తి చేసేందుకు 40 లక్షల వ్యయంతో ఆర్ఎంపీ అధికారులకు వెంటనే పని పూర్తి అయ్యేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎప్పటి నుంచో గణపవరం రహదారిని కూడా నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని రోడ్డు నాణ్యత విషయంలో ప్రజలు బాధ్యత తీసుకొని నాణ్యతాపరమైన లోపాలు లేకుండా పనులు జరిగేందుకు అందరూసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, టెంటూ నాగమణి, పసల అచ్చుతం, పుల్లా బాబీ, గంటా సుబ్రమణ్యం, పసుపులేటి అమ్మిరాజు, కొడవ టిగంట్టివెంకట నరసింహాచార్యులు,పాలూరువెంకటేశ్వరరావు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# సుభోద నిలయం, సెయింట్ థెరిస్సా ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ఆంగ్ల విభాగం నిర్వహణలో, ఏలూరు ఎన్ ఆర్ పేట కేపీ సింగ్ వీధిలోని సుభోద నిలయం సంయుక్తంగా నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో శుభోద నిలయం ఏర్పాటు చేసి40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థినిలకు నిర్వహించిన వ్యాసరచన, షార్ట్ స్టోరీ ఫిలిమ్స్, జానపద నృత్యాలు, వీధి నాటికలు పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. సెయింట్ థెరిస్సా సంస్థకు, సుభోద నిలయానికి మధ్య బావ సారూప్య సంబంధాలు కొనసాగుతూనే ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ డాక్టర్ మెర్సి అన్నారు. కార్యక్రమానికి ఆంగ్ల శాఖ అధిపతి డాక్టర్ ఫాతిమారాణి ఆహ్వానం పలికారు.

ఈ వేడుకకు అతిథులుగా ఎమ్ టీవీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ కాగిత మాణిక్య రావు, ఆర్ సి ఎం పీఠం వికార్ జనరల్ రెవ. ఫాదర్ డాక్టర్ పి.బాల ముఖ్య అతిథిగా విచ్చేసి సాంస్కృతిక ఉత్సవాలకు తమ అవగాహనా దృక్పథాలను జోడించి సత్కరించారు. రెవరెండ్ సీనియర్ ఎర్నెస్టీన్ ఫెర్నాండెజ్, సెయింట్ పాల్స్ కమ్యూనిటీ సుపీరియర్ రెవ. వర్గీస్( విజయవాడ), శుభోద నిలయం రెక్టార్, ఈ కార్యక్రమ సారధి రెవ. ఫాదర్. ఆల్ఫోన్స్ ఎలింగికల్,ఫాదర్ జార్జ్ తదితరులు ప్రసంగించారు. జార్జ్ శుభోద నిలయం సేవలను సోదాహరణంగా వివరించారు. ఫాదర్ ఆల్ ఫోన్స్ వందన సమర్పణ చేశారు. వీరందరూ ఈవెంట్‌ను గ్రాండ్‌గా సక్సెస్ చేయడంలో కీలక పాత్రలు పోషించారు.

వారి నాయకత్వం మార్గదర్శకత్వం కార్యక్రమానికి ఐక్యత ఉద్దేశ్యాన్ని తీసుకువచ్చింది. అంతకుముందు జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు వారి శ్రమను, అంకితభావాన్ని గుర్తించి వారికి తగిన సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందజేశారు. సుమారు 1500 మంది విద్యార్థులు, వివిధ విభాగాల అధిపతులు, అంకితభావంతో పనిచేసే సిబ్బంది ఈవెంట్ అంతటా ప్రతిధ్వనించే ఒక శక్తివంతమైన సమ్మిళిత సమాజ స్ఫూర్తిని సృష్టించారు.

# బాల్య వివాహాలు రూపు మాపేందుకు కృషి చేయాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా స్త్రీ, సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి అన్నారు. శుక్రవారం భీమవరం ఐఎంఏ హాల్ నందు జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డిఅండ్‌హెచ్‌ఓ డా డి.మహేశ్వర రావు సంయుక్తంగా సమావేశమై బాల్య వివాహాలు, హైరిక్స్ ప్రెగ్నెన్సీ, ఎనీమియా, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై మెడికల్ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి. సుజాత రాణి మాట్లాడుతూ విద్యార్థినులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించాల న్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీనెం. 1098ను మరింత విస్తృతంగా ప్రచారంచేయాలన్నారు. డిఎంహెచ్‌ఓడాక్టర్ డి.మహేశ్వర రావు మాట్లాడుతూ హై రిస్క్ ప్రెగ్నెన్సీలను, రక్తహీనత కలిగిన గర్భవతులను గుర్తించి సరైన పోషకాహారం అందేలా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి కేసులను క్షుణ్ణంగా పరిశీలించి వీటి వలన కలిగే అనర్ధాలను అవగాహన కల్పించాలన్నారు. పిహెచ్సిలో పనిచేసే వైద్యులు బయోమెట్రిక్‌ను తప్పక వేయాలని ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు సంబంధిత హాస్పిటల్ నందు విధులు నిర్వహించాల్సిందే అని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారిని డా.సుధా లక్ష్మి,బాలల సంరక్షణ అధికారి రాజేష్, జిల్లాలోని మెడికల్ అధికారులు,సిడిపిఓలు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలపై ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ట్రూఆఫ్,సర్దుబాటు కరెంటు చార్జీలు పెంచం అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి – సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్ డిమాండ్ శుక్రవారం ఉదయం ఏలూరు ఆర్ఆర్ పేటలో జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏలూరు నగర కార్యదర్శి పి. కిషోర్‌లి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన టిడిపి,జనసేన ,బిజెపిల కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే విద్యుత్తు రంగంలో అమలవుతున్న ట్రూ ఆఫ్, సర్దుబాటు,ఇందనపు చార్జీలు అదనపు కరెంటు చార్జీలు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ గత వైసిపి ప్రభుత్వాన్ని ఎండగడుతూ ధరలు పెంపు దలపై బాదుడే బాదుడు కార్యక్రమం చేసిందని గుర్తు చేశారు. దీనిపై ముఖ్యమంత్రి గాని,కూటమి ప్రభుత్వం పెద్దలు ఎవరు నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. వెంటనే విద్యుత్తు శాఖ ప్రతిపాదించిన ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని కిషోర్ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం నగర కమిటీ సభ్యులు బి జగన్నాథరావు,కె రామాంజనేయులు,వైయస్ కనకారావు, మహిళా నాయకులు జి శారద, సీనియర్ నాయకులు కంది విశ్వనాథం, జి ఏసుబాబు ఎం ఇస్సాక్,జి శివ కుమార్,మీసాల సత్యం, సత్తిరాజు, చంద్రశేఖర్,బుజ్జి,షరీఫ్ ,యోనా మొహిద్దిన్, బీవీసత్యనారాయణ, అల్లం వెంకటేశ్వరరావు, మొండూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నానంటే నేనున్నాను అనే భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్నారు అని తెలిస్తే వారికి భరోసాగా నేనున్నాను అని ముందు వరుసలో నిలబడే మనసున్న మంచి వ్యక్తి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అని కొనియాడు తున్నారు. వివరాల్లోకి వెళితే చొప్పరమన్నగూడెం కి చెందిన యడ్లపల్లి ఆమోస్ అను వ్యక్తి అనారోగ్యంతో రాజమండ్రి లోని జిఎస్ఎల్ హాస్పటల్ నందు వైద్య సేవలు పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బంది కారణంగా తగిన డబ్బు లేకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యం అతనిని తీసుకు వెళ్లిపొమ్మని చెప్పడంతో దిక్కు తోచని కుటుంబ సభ్యులు జన సైనికులను సంప్రదించగా వెంటనే జనసైనికులు పోలవరం శాసనసభ్యులు బాలరాజు దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలియచేయగానేవారు వెంటనే కాకినాడ శాసనసభ్యులు పంతం నానాజీ తో మాట్లాడి కాకినాడ హాస్పటల్లో చేర్పించి బాధితుడికి వైద్య సేవలతో పాటు ఆక్సిజెన్ అందించి ప్రాణాలు కాపాడినట్లు జనసైనికులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా రాత్రి సమయం అయినప్పటికీ ఒక మనిషిని కాకినాడ పంపి బాధితుడికి అండగా ఉండి ధైర్యాన్ని కల్పించారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని సహాయం చేసిన ఎమ్మెల్యే బాలరాజుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అన్నివేళలా అండగా ఉంటానని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని ఎమ్మెల్యే బాలరాజు తూచా తప్పకుండా పాటిస్తున్నారని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.